ఘనంగా జాతీయ గణితశాస్త్ర దినోత్సవం

జడ్చర్ల, డిసెంబర్ 21 : మండల కేంద్రంలోని బాదేపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణిత పోటీలు, క్విజ్‌పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం చంద్రకళ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత గణిత విద్వాంసులని గణితం నేర్చుకోవడంతో అనేక విషయాల్లో పరిష్కారాలు కనుగొనవచ్చన్నారు. అదేవిధగా జడ్చర్లలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో శనివారం శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సజీలాపర్విన మాట్లాడుతూ గణిత దినోత్సవం విద్యార్థుల సృజనాత్మకతకు చక్కటి అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. విద్యార్థులు వివిధ రకాల ప్రదర్శనలు ప్రదర్శించారు. అదేవిధంగా విద్యార్థులు ముగ్గుల పోటీల్లో పాల్గొని ముగ్గులు వేశారు. అలాగే ఆలూరు ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం యుగందర్ మాట్లాడుతూ నిత్య జీవితం అంతా గణితంతో ముడిపడి ఉందన్నారు. కార్యక్రమంలో ఏజీఎం భాస్కర్ రెడ్డి డీన్ విజయవర్ధన్‌రెడ్డి, జయప్రకాశ్, లక్ష్మణ్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.


ఊట్కూర్ : చదువ్వితత ప్రక్రియలో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : గణిత అధ్యాపకులను సన్మానిస్తున్న విజేత వెంకట్‌రెడ్డి

కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లో..

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), డిసెంబర్ 21: శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా శనివారం జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు శ్రీనివాస రామానుజాన్ని ఆదర్శంగా తీసుకుని శ్రద్ధగా చదివి గణిత శాస్త్రంలో పట్టు సాధించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గణితం నాగరికతకు అద్దంలాంటిది

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబర్ 21 : గణితం నాగరికతకు అద్దంలాంటిదని జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి అన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఆ కళాశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజేత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ భారత దేశం ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన గొప్ప గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని కొనియాడారు. అనంతరం గణిత అధ్యాపకులను శాలువా, మెమోంటోతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జ్యోతి నందన్‌రెడ్డి, యాజమాన్య సభ్యులు రాఘవేంద్రరావు, సతీశ్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గణితంపై ఆసక్తి పెంచుకోవాలి

ఊట్కూర్, డిసెంబర్ 21 : గణితంపై విద్యార్థులు ఆసక్తిని పెంచుకోవాలని ఎడవెల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్పన, ఊట్కూర్ సీపీఎస్‌హెచ్ గురునాథ్ అన్నారు. గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విద్యార్థులు చతుర్విత ప్రక్రియల ఆకారంలో కూర్చుని ప్రదర్శన చేశారు. గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, డిసెంబర్ 21 : మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

- కలెక్టర్ విజయేందిరబోయి

సూచనలు చేస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 21 : మహిళా స్వయం సహాయక సంఘాలు వినూత్న ఆలోచనలతో వైవిధ్య కార్యక్రమాలు చేపట్టి జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గ్రామ సంఘాలు, మహిళా సమాఖ్యలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బ్యాంకు లింకేజీ కింద ఆర్థిక స్వావలంబనకు రుణం మంజూరు లక్ష్యం జనవరి 15 నాటికి పూర్తి చేయాలన్నారు. మహిళలకు ఆర్థిక సాయం అందించడంలో జిల్లా వెనుకబడి ఉందన్నారు. రూ. 381కోట్లకు గానూ రూ.280కోట్ల రుణం అందజేసినట్లు తెలిపారు. డీఆర్డీవో నర్సింహులు మాట్లాడుతూ ఇంకా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరని మహిళలను వెంటనే చేర్పించాలని పేర్కొన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, పీడీ జోజప్ప, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

- సీనియర్ అడ్వకేట్ లక్ష్మీపతి

సమావేహావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీపతి

కోస్గి టౌన్, డిసెంబర్ 21 : గ్రామీణ ప్రాంతాల్లోని రైతులందరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నారాయణపేట్ జిల్లా కోర్టు సీనియర్ అడ్వకేట్ లక్ష్మీపతి అన్నారు. శనివారం గుండుమాల్ మండలం కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒకరూ చట్టాలకు లోబడి ఉండాలన్నారు. బాల్యవివాహాలు చేపట్టరాదని, బాలకార్మికులను పనిలో ఉంచుకోవద్దన్నారు. రైతులు ఉచిత న్యాయ సహాయ సేవల కోసం టోల్ ఫ్రీనెంబర్ 15100 సేవలను ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి రేష్మరెడ్డి, ఏఈవోలు నరేందర్, హర్షవర్ధన్, పోలీసులు చంద్రనాయక్, జహంగీర్ పాషా, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జెడ్పీ సీఈవో అభినందనలు

క్రీడాకారులతో జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి

జడ్చర్ల, డిసెంబర్ 21 : సీఎంకప్ జిల్లా స్థాయి పోటీల్లో జడ్చర్ల మండలం తరపున పాల్గొని జిల్లా స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను శనివారం జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా జడ్చర్లలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించి వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నుంచి జరగబోయే రాష్ట్ర స్థాయి సీఎంకప్ పోటీల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో మంజులాదేవి, ఎంపీడీవో విజయకుమార్, పీఈటీలు మోయిన్, నిరంజన్, ఇలియజ్, బాలు, లక్ష్మణ్, అశ్వక్, విజయ్, వెంకటేశ్, శ్రీదేవి పాల్గొన్నారు.

సారా పట్టివేత

మహ్మదాబాద్ డిసెంబర్ 21 : మండలంలోని ముందితండాలో అక్రమంగా తయారు చేస్తున్న సారాను పట్టుకున్నట్లు కోస్గి ఎక్సైజ్ శాఖ ఎస్సై పురోషోత్తం రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు ముందితండాలో అక్రమంగా సారాను తయారు చేస్తున్న సమాచారం మేరకు శనివారం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించగా మూడు లీటర్ల సారా, వంద లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఎస్సై పురుషోత్తం రెడ్డి తెలిపారు.

ధ్యానంతో ఒత్తిడి నుంచి విముక్తి

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 21 : ధ్యానంతో ఒత్తిడి నుంచి విముక్తి పొందవచ్చని సుప్రభాత్ హెల్త్ క్లబ్ అధ్యక్షుడు పాండురంగం అన్నారు. శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా బాయ్స్ కళాశాల మైదానంలో వాకర్స్, మహిళలు ధ్యానం చేసి ఒకరి నొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం లభిస్తుందని ధ్యాన శిక్షకులు తెలిపారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, డిసెంబర్ 21 : ప్రపంచ మెడిటేషన్ దినోత్సవం సందర్భంగా జడ్చర్ల మండలం కోడ్గల్ ఉన్నత పాఠశాలలో శనివారం మెడిటేషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ పాఠశాల విద్యార్థులు ప్రతి రోజు 15 నిమిషాల పాటు ధ్యానం, యోగాసాధన చేస్తారని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. అదేవిధంగా మండలంలోని గంగాపూర్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులచే ధ్యానం చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశిధర్, ఫాతిమ, తాహేర్, శరణప్ప, కరుణాకర్, హెచ్ఎం అనంతప్ప, జ్యోతి, షర్మిల, విష్ణువర్ధన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, కవిత, చన్నమ్మ పాల్గొన్నారు.

జడ్చర్ల : కోడ్గల్ ఉన్నత పాఠశాలలో ధ్యానం చేస్తున్న విద్యార్థులు

భూత్పూర్ : మద్దిగట్ల యూపీఎస్ పాఠశాలలో మెడిటేషన్ చేస్తున్న ఉపాధ్యాయులు

మెడిటేషన్‌తో ప్రశాంతత

భూత్పూర్, డిసెంబర్ 21 : మెడిటేషన్‌తో ప్రశాంతత లభిస్తుందని పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం మండలాధ్యక్షుడు బాలరాజుగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని మద్దిగట్ల యూపీఎస్ పాఠశాలలో ప్రపంచ మెడిటేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులతో ధ్యానం చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట, డిసెంబర్ 21 : ధ్యానం యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం కలుగుతాయని ఆర్ట్ఆఫ్ లివింగ్ ఆర్గనైజర్ ఆంజనేయులు, ఆర్ఎస్సై శివశంకర్ అన్నారు. శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పరేడ్ మైదానంలో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులకు ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు, పతాంజలి యోగా సమితి సభ్యులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

- డీఈవో ప్రవీణ్‌కుమార్

జడ్చర్ల, డిసెంబర్ 21 : విద్యార్థులు ఇష్టంగా చదివి ఉన్నతశిఖరాలకు ఎదగాలని డీఈవో ప్రవీణ్‌కుమార్ సూచించారు. శనివారం మండలంలోని గంగాపూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి డీఈవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన పాఠశాలను సందర్శించి తరగతి గదులలో విద్యార్థులతో ముచ్చంటిచారు. విద్యార్థులందరు ఇష్టంతో చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం అనంతప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రోనిపల్లికి రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలి

ధన్వాడ, డిసెంబర్ 21 : మండలంలోని మంత్రోనిపల్లిలో పంచాయతీ కార్యదర్శి లేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గ్రామంలో అభివృద్ధి కుంటుపడింది. విద్యార్థులకు అవసరమైన పత్రాల కోసం గున్ముక్ల కార్యదర్శి రాఘవేందర్ గౌడ్‌ను సంప్రదించాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వెంటనే మంత్రోనిపల్లి గ్రామానికి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని కోరారు.

యాదవ మహాసభ మండలాధ్యక్షుడి ఎంపిక

ధన్వాడ, డిసెంబర్ 21 : ధన్వాడ మండల యాదవ మహాసభ నూతన కార్యవర్గాన్ని శనివారం మండల కేంద్రంలో ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా నాయకులు రాంచంద్రయ్య, రఘువీర్ యాదవ్ తెలిపారు. మండల లాధ్యక్షుడిగా రఘువీర్‌యాదవ్, ఉపాధ్యక్షుడిగా ఆంజనేయులు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా అంజియాదవ్, కార్యదర్శులుగా శ్రీనివాస్, కురుమూర్తి, సంయుక్త కార్యదర్శులుగా రాంగోపాల్, రాంచంద్రయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేడు జిల్లా కేంద్రం నుంచి మన్యంకొండకు పాదయాత్ర

పాలమూరు, డిసెంబర్ 21 : పాలమూరు ధర్మవాహిని పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని భక్త బృందాలచే శ్రీరుక్మిణి పాండురంగ స్వామి ఆలయం బండ్లగేరి నుంచి మన్యం కొండ వరకు లోక కల్యాణార్థం రెండో సారి పాద యాత్ర కార్యక్రమం చేపట్టనున్నట్లు వ్యవస్థాపకుడు జోషి సంతోష్ ఆచార్య తెలిపారు. ఈ పాదయాత్రలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అదేవిధంగా పాదయాత్రలో సాంప్రదాయ దుస్తులతో రావాలని, వివరాలకు 9885920265ను సంప్రదించాలని కోరారు.

ఆల్ ఇండియా పోటీల్లో విజేతగా నిలవాలి

- పీయూ వైస్ చాన్స్‌లర్ శ్రీనివాస్

ఆర్చరీ, యోగా క్రీడాకారులతో వీసీ, పీయూ పీడీ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబర్ 21 : సౌత్‌జోన్, ఆల్ ఇండియా పోటీల్లో క్రీడాకారులు విజేతలుగా నిలవాలని పాలమూరు యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ జీఎన్.శ్రీనివాస్ సూచించారు. శనివారం పీయూ పరిపాలన భవనం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సౌత్‌జోన్, ఆల్ఇండియా పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ట్రాక్ సూట్, టీమ్ యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ క్రీడాకారులు మంచి ప్రతిభ కనబర్చాలని, క్రీడా స్ఫూర్తిని చాటాలని సూచించారు. పీయూ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ భువనేశ్వర్‌లోని కిట్ యూనివర్సిటీలో ఈనెల 24 నుంచి 27వ తేదీ వరకు జరిగే సౌత్‌జోన్, ఆల్ ఇండియా పోటీల్లో యూనివర్సిటీ ఆర్చరీ (మహిళలు-పురుషులు)జట్టు, యోగా (మహిళల జట్టు) పాల్గొంటాయన్నారు. కార్యక్రమంలో పీయూ రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప, ఓఎస్డీటూ వీసీ మధుసూదన్‌రెడ్డి, మేనేజర్, కోచ్‌లు డాక్టర్ అరుణ్‌కుమార్, బాలమణి, డాక్టర్ రజిని, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచాలి

- శిక్షణ కలెక్టర్ గరిమనరుల

మెడల్స్ అందజేస్తున్న శిక్షణ కలెక్టర్

మక్తల్, డిసెంబర్ 21 : సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి సీఎం క్రీడల్లో ప్రతిభ కనబరిచి నారాయణపేట జిల్లా పేరును రాష్ట్ర వ్యాప్తంగా మార్మోగించాలని నారాయణపేట శిక్షణ కలెక్టర్ గరిమ నరలా అన్నారు. ఈనెల 20వ తేదీన మక్తల్‌లో జరిగిన నారాయణపేట జిల్లా సీఎం కప్ సైక్లింగ్ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు శనివారం మక్తల్ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో శిక్షణ కలెక్టర్ గరిమానురిలా మెడల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడకారులు రాష్ట్రస్థాయిలో కూడ మంచి ప్రతిభ కనబర్చాలని సూచించారు. సైక్లింగ్ పోటీల్లో విద్యార్థులు భారీ స్థాయిలో పాల్గొనేందుకు చర్యలు చేపట్టిన నారాయణపేట జిల్లా సైకిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపాలాన్ని శిక్షణ కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్, గురుకుల ప్రిన్సిపాల్ చంద్రకళ, పీడీలు విష్ణువర్ధన్, ఈశ్వర్, విద్యాసాగర్, రాకేశ్, రమేశ్‌కుమార్, మీనాకుమారి, సౌమ్య, అమ్రేశ్, దామోదర్, దీప, నరేశ్, వెంకటరాములు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

జడ్చర్ల, డిసెంబర్ 21 : జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత అధ్యక్షతన సాధారణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డితో పాటు కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని సమస్యలు, అభివృద్ధి పనులపై సభ్యులు చర్చించి 41 అంశాలను ఆమోదించారు. ప్రతి వార్డుకి సివిల్ వర్క్స్‌కు గానూ రూ.లక్ష చొప్పున కేటాయించారు. అదేవిధంగా చెత్తను సేకరించడానికి గానూ ప్రైవేట్ వారికి అప్పగించుటకు ఫైలట్ ప్రాజెక్టు కింద మూడు వార్డులు 13, 24, 26వ వార్డులను ఎంపిక చేసినట్లు మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు. ఇందుకుగానూ నెలకు రూ.50చొప్పున ఇంటింటికీ వసూలు చేయుటకు ఆమోదం తెలిపినట్లు వివరించారు. సమావేశంలో కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, ఉమాశంకర్‌గౌడ్, చైతన్య చౌహాన్, మహేశ్, నవనీత కొరిడల్, జ్యోతికృష్ణారెడ్డి, లత, చైతన్య, సతీశ్, ఉమాదేవి, రాజు, శశికిరణ్, రాజు, నందకిశోర్ గౌడ్‌ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పుష్పలత

పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

కృష్ణ, డిసెంబర్ 21 : కృష్ణ మండలంలోని ముడుమాల ప్రాథమిక పాఠశాలలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాఠశాల పరిస్థితులు, చదువులపై చర్చించారు. ఉపాధ్యాయుల పనితీరు, విద్యాభివృద్ధి, మధ్యాహ్న భోజనం, ఇంటివద్ద తల్లిదండ్రుల పాత్ర తదితర అంశాలపై చర్చించినట్లు ప్రధానోపాధ్యాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీలు అర్హతకు మించి వైద్యం చేస్తున్నారు

ఆర్ఎంపీ వైద్యుడిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డీఎంహెచ్‌వో

మూసాపేట, డిసెంబర్ 21 : అడ్డాకుల మండలంలో ఆర్ఎంపీ వైద్యులు అర్హతకు మించి రోగులకు వైద్యం చేస్తున్నారని జిల్లా వైద్యాధికారి కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని కొన్ని ఆర్ఎంపీ వైద్యశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా అన్వర్ వైద్యశాలలో రోగులకు సెలాన్ బాటిల్స్ పెడుతూ, ఇష్టానుసారంగా యాంటిబైటిక్ మాత్రలను ఇవ్వడం చూసి క్లినిక్‌కు తాళం వేశారు. కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి రంగసాని మంజుల తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు వృథా కాకుండా చూడాలి

ఊట్కూర్, డిసెంబర్ 21 : పెద్ద చెరువు ఆయకట్టు కింద యాసంగి వరి పంట పండించే రైతులకు సాగు నీటిని వృథా చేయకుండా అవసరం ఉన్నంతవరకు మాత్రమే వదిలేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ తాసీల్దార్ రవికి రైతులు వినతిపత్రం అందజేశారు. సాగు నీటిని వృథాగా వదిలితే పంట చివరి దశలో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని తాసీల్దార్ దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో రైతులు శివా రెడ్డి బసిరెడ్డి, వెంకటయ్య, అశోక్ ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

మరికల్ : పస్పుల కేజీబీవీ గేట్ ఎదుట విద్యార్థుల తల్లిదండ్రుల ఎదురుచూపులు

మరికల్, డిసెంబర్ 21 : సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మె చేస్తుండడంతో కేజీబీవీ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నష్టం జరుగుతుందని, ప్రభుత్వం ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి కేజీబీవీ విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. శనివారం మండలంలోని పస్పుల గ్రామంలో కేజీబీవీ పాఠశాల వద్ద తల్లిదండ్రులు విద్యార్థులను కలిసేందుకు వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు సమ్మెలో ఉండడంతో వారు ఆవేదనకు గురయ్యారు. తమ పిల్లలు పదో తరగతి చదువుతున్నారని, రెండు నెలల్లో పరీక్షలు ఉన్నాయని, ఉపాధ్యాయులు లేకుంటే చదువులు ఏలా ముందుకు సాగుతాయని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం త్వరగా ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి తమ పిల్లలకు న్యాయం చేసి పరీక్షల సమయానికి సిలబస్ పూర్తి చేయించాలని కోరారు.

మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి

దేవరకద్ర, డిసెంబర్ 21 : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఎంఈవో బలరాం అన్నారు. శనివారం మండలంలోని డోకూర్ గ్రామ సమీపంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులను చూసేందుకు వచ్చినప్పుడు బయటి నుంచి ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోరాకూడదని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is hereby noticed to the general public that S.Chinna Yadagiri S/o Late. S.Hanumanth, resident of Badepally, Jadcherla town, Mahabubnagar district has lost his original registered document no.918/ 1985 (link document) of his property i.e., H.No. 1-246/d, over plot no.20, in sy No. 64, extent 200.00sq. yards, bounded as **East:** 30 feet road, **West:** Plot No.19 of Somadri, **North:** Land of Narsappa, **South:** 20 feet Road, situated at block no.1, Badepally, Jadcherla municipality, Mahabubnagar district through registered relinquishment deed no. 13712/ 2024 from his mother & brothers, while he was traveling from his house to registrar office, Jadcherla on 05.12.2024 on his motor cycle on the way he found missing his original registered document (link document). If the above said document is found in the possession of anybody or got any objection, rights or claims, they shall approach the under signed within (7) days. if no such claims are received, deeming that there are no objections, rights or claims over the said property and the said deed is really lost and that any further subsequent claims / rights will not be entertined.

T. CHANDRA SHEKAR, Advocate & Notary, H.No. 4-11-25, Ramnagar, I- Town, Police Station, Mahabubnagar Cell: 9396321776

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు N. Srikanth S/o Usenaiah, age 26 years, Occ: Business, R/o H.No.4-76/1, Chinna Waddemanu Village, Chinnachintha kunta Mandal, Mahabubnagar Dist., **Applicant/ Borrower / Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The residential House bearing No.4-58 admeasuring 155.11 Sq.Yrds situated at Chinna Waddemanu Village, Chinnachintha Kunta Mandal, Mahabubnagar Dist., which is bounded as under : **East:** Drinage & House of Srinu, **West:** House of Suresh, **North:** Road, **South:** House of Samuel.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.309 of 2024
Between
SHRIRAM CHITS (P) LTD
BR. Mahabubnagar ... **Disputant**
And
M.Yadagiri Goud and others ... **Opponents**
To
NOTICE

1. M. Yadagiri Goud S/o Ramulu Goud, aged 57 years, Occ: Doctor, Teja Hospital, Market Rod, T.D.Gutta, Mahabubnagar, R/o H.No.14-2-8/32, Bhoolaxmi Enclave, Near Bhageeratha Colony, Mahabubnagar.
2. Vamshi Krishna S/o Venkat Ramulu, aged 30 years, Occ: Typist, MPDO, MPP Makthal Mdl, Narayanapet Dist, R/o H.No.14-10-70/5, Shantinagar Colony, Marlu, Mahabubnagar.
3. M. Sharath Kumar S/o Ashok Kumar, aged: 31 years, Occ: Typist